# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.19/2023 తే.05-04-2023

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**డియర్ కామ్రేడ్స్,** "Kindly celebrate OPG's 101st Birth Day on 8.4.2023"

మన రాష్ట్ర 3వ సర్కిల్ కార్యవర్గ సమావేశములు తేది. 10-03-2023న మహబూబ్‌నగర్ పట్టణములో "రాయల్ ఫంక్షన్ హాల్"లో నిర్వహించబడినవి. ఈ సమావేశానికి కా॥ బి. సునిత గారు అధ్యక్షత వహించారు. కా॥ సి.సింగ్ జనరల్ సెక్రటరీ గారు ముఖ్య అతిధిగా హాజరైనారు. రెండు జిల్లాల కార్యదర్శులు (ఖమ్మం, నల్గొండ) మినహాయించి అందరు జిల్లా కార్యదర్శులు మరియు ఒకరిద్దరు మినహా అందరు సర్కిల్ కార్యవర్గ సభ్యులు హాజరైనారు. మహిళా కార్మికులతో కలుపుకుంటే 100 మంది ప్రతినిధులు హాజరైనారు. జెండావందన కార్యక్రమముతో సమావేశాలు మొదలైనవి. కా॥ బి. సునిత రాష్ట్ర అధ్యక్షులు మరియు కా॥ కె. రాజరత్నం జిల్లా అధ్యక్షులు కలిసి, జాతీయ జెండాను ఎగుర వేశారు. కా॥ సి. సింగ్ జనరల్ సెక్రటరీ మరియు కా॥ శ్రీహరి సీనియర్ కామ్రేడ్ గార్లు కలిసి ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగుర వేశారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతు జిల్లాలలోని పరిష్కారము కాని సమస్యలు, జిల్లాలలోని పరిష్కారము కాని సమస్యలు గూర్చి వివరించారు. అదే విధంగా ఆల్ ఇండియా సమస్యలైన 3వ వేజ్ రివిజన్, న్యూ ప్రమోషన్ పాలసీ, 4జి/5జి పై నున్న పరిస్థితి, కౌన్సిల్, అకామిడేషన్‌లోనున్న పరిస్థితులను వివరంగా తెలిపారు. కా॥ సి. సింగ్ జనరల్ సెక్రటరీ గారు మాట్లాడుతూ 3వ వేజ్ రివిజన్‌పై ఎన్.ఎఫ్.టి.ఇ. చేస్తున్న కృషి, స్టాగ్నేషన్‌లు లేకుండా చేయటానికి చేసున్తన్న ప్రయత్నాలు, 78.2% మరియు 68.8% ఐ.డి.ఎ. లపై వివరంగా మాట్లాడినారు. జిల్లా కార్యదర్శులు మాట్లాడుతు క్రింది స్థాయిలో కార్మికులు చాలా నిరుత్సాహంగా యున్నారని తెలియజేశారు. కారణం 3వ వేజ్ రివిజన్ మరియు న్యూ ప్రమోషన్ పాలసీ పరిష్కరించకపోవుట బి.ఎస్.ఎన్.ఎల్.లో పరీక్షలు నిర్వహించే తీరుపై కూడ నిరసన తెలియచేశారు. సోప్ మరియు టవల్ ఇచ్చుటలో అధికారుల తీరును తప్పు పట్టారు. ముఖ్యంగా ఆన్‌లైన్ అటెండెన్స్‌లో గ్రూప్"డి" వారిని కొందరు అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. ట్రాన్స్‌ఫర్‌ల విషయానికి వస్తే జె.ఇ. క్యాడర్‌కు అన్యాయం జరుగుతుందని తెలియజేశారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు సర్కిల్ కార్యదర్శి మరియు జనరల్ సెక్రటరీ గార్లు సమాదానాలు ఇచ్చిన సంతృప్తికరంగా లేదనేది స్పష్టమైనది. కావున 3వ వేజ్ రివిజన్ పై కేంద్ర యూనియన్ తొందరగా చర్యలు గైకొంటే పరిస్థితి వేరుగా యుంటుంది. స్టాగ్నేషన్ తో ఉపశమనము కొంత తగ్గగలదు. ఇది వాస్తవము. పరిస్థితిని చక్కబెట్టుటకు ఎన్.ఎఫ్.టి.ఇ. అన్ని నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్‌లను కలుపుకొని పోరాటము చేయాలని నిర్ణయించి తేది. 07-02-2023 న ఒక కార్యక్రమాన్ని నిర్వహించినది. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మరియు కేంద్ర ప్రభుత్వము మొండిగా వ్యవహరిస్తున్న కారణంగా ఈ పరిస్థితి వచ్చింది గ్రహించాలి. ఆ తరువాత సర్కిల్ యూనియన్ జనరల్ సెక్రటరీ గారిని, రాష్ట్రంలో గెలిచిన ఆరుగురు జిల్లా కార్యదర్శులను మరియు ఆల్ ఇండియా క్యారమ్స్‌లో గెలుపొందిన కార్మికులను శాలువలతో సత్కరించినారు. మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి మరియు వారి మిత్ర బృందం జనరల్ సెక్రటరీ మరియు సి.ఎస్. గార్లను గజమాలలతో సత్కరించారు. అదే విధంగా సర్కిల్ అధ్యక్షులను మెమోంటో మరియు శాలువతో ఘనంగా సత్కరించారు. చివరిగా సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతు సర్కిల్‌లో మన యూనియన్ మెంబర్‌షిప్‌ను పెంచాలని అందరిని కోరారు. మహబూబ్‌నగర్ కామ్రేడ్‌లు కా॥ అంజనేయులు గారి నాయకత్వంలో సర్కిల్ కార్యవర్గ సమావేశములు జయప్రదం కావటానికి శక్తికి మించి శ్రమించారు. వారికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సర్కిల్ కార్యదర్శి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

**ఈ సమావేశములో సర్కిల్ యూనియన్ ఆఫీసును డెవలప్‌మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్ సర్కిల్ యూనియన్‌తో చర్చించి నిర్మించాలని నిర్ణయించడమైనది. ఇది జనరల్ సెక్రటరీ గారి సమక్షములో జరిగిన నిర్ణయము గుర్తించాలి.**

2. ఇంటర్నేషనల్ ఉమెన్స్ ఇయర్‌ను పురస్కరించుకొని తేది. 11-03-2023 న సర్కిల్ యూనియన్ ఆఫీసు అవరణలో ఎన్.ఎఫ్.టి.ఇ-బి.ఓస్.ఎన్.ఎల్. మహిళా ఉద్యోగులు కా॥ లక్ష్మి వైద్యనాథ్ గారి అధ్యక్షతన సమావేశమై ఎన్.ఎఫ్.టి.ఇ. - బి.ఎస్.ఎన్.ఎల్. వర్కింగ్ ఉమెన్స్ కో-ఆర్డినేషన్ కమిటిని ఏర్పాటు చేశారు. ముందుగా కేక్ కట్ చేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ ఇయర్ జరిపారు. కార్యక్రమములో మన జనరల్ సెక్రటరీ గారు, సి.ఎస్. గారు కూడా యున్నారు. తెల్‌గాణ సర్కిల్ కో-ఆర్డినేషన్ కమిటీకి కా॥ బి. సునిత ఎస్.ఎ. గారు చైర్మన్‌గా, కా॥ బి. సునిత ఎ.ఒ.ఎస్. గారు కన్వీనర్‌లుగా నియమించబడ్డారు. అదే విధంగా అన్ని జిల్లాల నుండి మహిళా ప్రతినిధులను కూడా నియమించటము జరిగినది.

కా॥ గీత ఒ.ఎస్. సర్కిల్ ఆఫీస్, మరియు కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. కమిటీ సభ్యుల సంఖ్య (14). ఆ తరువాత కా॥ సునిత చైర్మన్‌గా వ్యవహరించి మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకున్నారు. ఈ కమిటీకి కా॥ లక్ష్మి వైద్యనాథ్ గారు ముఖ్య సలహాదారులుగా యుంటారు. కా॥ గీత గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది. కా॥ కరుణాకర రెడ్డి ఎ.డి.ఎస్.(హెచ్.టి.డి)కా॥ బాస్కర్ ఎ.సి.ఎస్., కా॥ విజయ్ మరియు కా॥ నాగరాజు గార్లు కలిసి వచ్చిన వారందరికి మంచి భోజన సదుపాయము కల్పించారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

పై రెండు సమావేశాలకు సహకరించిన కా॥ హనుమంతురావు ఎ.సి.ఎస్., కా॥ వి.కె. ముత్తు డి.ఎస్., హెచ్.టి.డి. కా॥ ఎన్. వెంకటేశ్వర్లు ఎక్స్-ఎ.సి.ఎస్. కా॥ ప్రసన్న, కా॥ సత్యనారాయణ, వి.పి., మరియు కా॥ ఎ. సోమరెడ్డి కోశాధి గార్లకు నమస్సుమాంజలులు. ముఖ్యంగా కా॥ లక్ష్మి వైద్యనాథ్ రిటైర్డ్ ఎస్.ఎ. గారు తమ అమూల్యమైన సమయాన్నిఇచ్చిన దానికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది. మరియు హెచ్.టి.డి., సర్కిల్ ఆఫీస్ సంగారెడ్డి నుండి వచ్చిన మహిళఉద్యోగులకు పేరు పేరున ధన్యవాదములు. దేశం మొత్తంలో తెలంగాణ ఎన్.ఎఫ్.టి.ఇ. - బి.ఎస్.ఎన్.ఎల్. మొదటిగా వర్కింగ్ ఉమెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇది గర్వించదగ్గ విషయము.

మన రిక్వేస్ట్ మేరకు కా॥ సి. సింగ్ జనరల్ సెక్రటరీ గారు రెండు రోజులు మన కార్యకలాపాలలో పాలుపంచుకొని మంచి సలహాలు ఇచ్చారు మరియు కార్మికులను ఉత్తేజపరిచే విధంగా అన్ని సమస్యలపై వివరణ ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తుంది. ఓపికగా మన రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమాలను విజయవంతం చేశారు. వారికి కూడ ధన్యవాదములు.

3) త్వరలో జరుగనున్న టి.టి. పరీక్షకు 2020-2021 సం॥లకు (7) ఖాళీలను గుర్తించారు. వాటిని ఈ విధంగా విభజించారు. (ఎ) 2020 సం॥నకు గాను 1 - (ఒ.సి). ఖాళీని హెచ్.టి.డి.లో చూపించారు. (బి) 2021కి గాను హెచ్.టి.డి. - 2 (ఒ.సి) 2(ఎస్.టి.) ఖాళీలుగా గుర్తించారు. అదే విధంగా మెదక్ -1 (ఒ.సి) -1 (ఎస్సీ) ఖాళీలుగా గుర్తించారు. పరీక్ష వ్రాస్తున్న వారు ఈ విషయాన్ని గుర్తించుకోవాలి.

4) ఎల్.సి.ఎం. గూర్చి ఒ.ఎ వరకు నామినేషన్‌లు పంపుచున్నాము. హెచ్.టి.డి. వారు రాష్ట్రంలో మొదటిగా తేది. 01-03-2023 న ఎల్.సి.ఎం. నిర్వహించారు. మిగతా జిల్లా కార్యదర్శులు కూడా అధికారులతో చర్చించి ఎల్.సి.ఎం.లు జరిపించుమని కోరుచున్నాము.

5) **తేది.01-04-2023 నుడి ఐ.డి.ఎ. 1.1% పెరిగింది మొత్తం 201.2% + 1.1% - 202.3% తేది. 01-04-2023 నుండి వస్తుంది.**

6) హెచ్.టి.డి.లో (3) క్రొత్త బ్రాంచీలు ఏర్పాటు చేశారు. (1) కొంపల్లి (2) అమీర్‌పేట్ (3) చార్మినార్ కా॥ వి.కె. ముత్తు, జిల్లా కార్యదర్శి మరియు వారి మిత్ర బృందము బ్రాంచీలు ఏర్పాటు చేయటంలో సహకరించారు. వారికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తుంది. క్రొత్త మెంబర్‌షిప్ తేవటంలో హైద్రాబాద్ వారు రాష్ట్రంలో ఎప్పుడు ముందుంటారు. వారందరికి నమస్సుమాంజలులు.

7) చాలా కాలం నుండి పెండింగ్‌లో యున్న గ్రూప్ 'సి' మరియు గ్రూప్ 'డి' క్యాడర్‌లలోని ట్రాన్స్‌ఫర్‌లను తేది. 03-03-2023 న సర్కిల్ అధికారులు విడుదల చేశారు. (ఒకటి మినహాయించి) సర్కిల్ అధికారులకు కృతజ్ఞతలు ఇదే విధంగా జె.ఇ. క్యాడర్‌లో నున్న రూల్-8 ట్రాన్స్‌ఫర్‌లను ఇవ్వాలని అధికారులను కోరాము. కొన్ని జిల్లాల్లో ఖాళీలు ఎక్కువగా వుండటంచే జాప్యం జరుగుతుంది. దానికి పరిష్కారం కనుగొనుటకు ప్రయత్నించుచున్నాము. ఈ విషయం సర్కిల్ కౌన్సిల్‌లో కూడా వున్నది.

8) తేది. 18-12-2022న జరిగిన జె.టి.ఒ., ఎల్.ఐ.సి.స్పెషల్ పరీక్ష ఫలితాలు తేది. 31-03-2023న వచ్చినవి. దేశం మొత్తంలో 429 మంది జె.టి.ఓ.లు అయ్యారు. (ఒ.సి. - 305, ఎస్సీ - 87, ఎస్టీ - 37) మన రాష్ట్రంలో 12 మంది ఉత్తీర్ణులైనారు. (ఓ.సి.-6, ఎస్సీ -4, ఎస్టీ - 2) వారందరికి సర్కిల్ యూనియన్ శుభాభివందనములు తెలియజేస్తుంది.

9) తేది. 04-04-2023న ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశము యూనియన్ ఆఫీసులో కా॥ చలపతి రావు గారి అధ్యక్షతన జరిగింది. మొదట కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షులు మరియు కన్వీనర్ గారు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగురవేశారు. కా॥ టి. దుర్గా రావు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మెడికల్ బిల్స్ సెటిల్ కావడం లేదని, 3వ వేజ్ రివిజన్, పెన్షన్ రివిజన్, ప్రమోషన్ పాలసీలు పరిష్కరించక పోవడం వలన సభ్యులు అసంతృప్తిగా వున్నారని చెప్పారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి, హైదరాబాద, కా॥ లక్ష్మయ్య, కోశాధికారి, హైదరాబాద్, కా॥ సింగం నరసింహ్మారావు ఎ.ఐ.టియు.సి. నాయకుడు హాజరై ప్రసంగించారు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ సమస్యల యొక్క పరిస్థితిని వివరముగా తెలియజేశారు. ఆ తరువాత కా॥ దుర్గారావు మరియు వారి మిత్ర బృందం అతిధులను శాలువలతో సత్కరించినారు. వారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**